587) రామక్రియ / ఖరహరప్రియ

ప॥ ఇంతట నిట్టివిచ్చేసి యింతి గూడితే గనక। వంతుకు నిన్ను జాణదేవర వనవచ్చును॥

చ॥ తనలోనె తలపోసి తప్పక చూచేవేళ। వనితను దేవగన్య యనవచ్చును।
పనివి నిన్ను దలచి పాటలు పాడేవేళ। అనుగు గంధర్వకాంత యనవచ్చును॥

చ॥ చలపట్టి విరహాన జలకేళి సేయువేళ। అలివేణి నాగకన్య యనవచ్చును।
చలువకు చంద్రకాంత శిలపై బొరలువేళ। అలరిన చంద్రకన్య యనవచ్చును॥

చ॥ శ్రీవేంకటేశ నీవు చెలియ గూడినవేళ। ఆవటించి నిజలక్ష్మి యనవచ్చును।
వోపల నీ సొమ్ములలో వురమున మోచువేళ। దేవియలమేలుమంగ దిష్టమనవచ్చును॥